DYNAMIC EDITION
# వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 2
ఆదివారం, నవంబరు 26, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## భారీ బైక్ ర్యాలీ.. సీఎల్పీ నేత భట్టి ఎన్నికల ప్రచారం

### భట్టి, తుమ్మల, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు ప్రజల ఘనస్వాగతం



సత్తుపల్లి నియోజకవర్గం నుంచి ప్రారంభమైన కాంగ్రెస్ ఎన్నికల బైక్ ర్యాలీ ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపారానికి చేరుకుంది. గుంటుపల్లి గోపారంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి లకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఎర్రుపాలెం మండలంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీకి వేలాది వాహనాలు తరలిరావడంతో నాలుగు కిలోమీటర్ల పొడవున బైక్ ర్యాలీ సాగుతుంది. దారి పొడవున ప్రజలకు అభివాదం చేస్తూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రచారం కొనసాగిస్తున్నారు.



## సచివాలయానికి వెళ్లని సీఎం మనకు అవసరమా?: ప్రధాని నరేంద్ర మోడీ

హైదరాబాద్: తెలంగాణలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. సచివాలయానికి వెళ్లని సీఎం మనకు అవసరమా? అని ప్రశ్నించారు. ఫామ్‌హౌజ్‌లో పడుకునే ముఖ్యమంత్రి మనకు అవసరమా? అని సీఎం కేసీఆర్‌ను విమర్శించారు. ఓటలకు బయపడే సీఎం కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తూప్రాన్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడారు. 26/11 దాడుల్లో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. చేతకాని అసమర్థ నాయకులు దేశాన్ని పాలిస్తే ఇలానే ఉంటుందని మోదీ అన్నారు. కాంగ్రెస్, కేసీఆర్ ఒక్కటే ఇద్దరితో జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ప్రజలను కలవని సీఎం మనకు అవసమా? అంటూ తెలుగులో మాట్లాడిన మోడీ దుబ్బాక, హుజూరాబాద్‌లో ట్రైలర్ చూశారు. ఇకపై సినిమా చూస్తారని అన్నారు. బీజేపీతోనే సకల జనుల సౌభాగ్య తెలంగాణ సాధ్యమవుతుందని ప్రధాని మోదీ అన్నారు. బీజేపీ తెలంగాణ ప్రతిష్టను పెంచుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బీసీ ముఖ్యమంత్రిని చేయాలని బీజేపీ నిర్ణయించింది. సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. బీసీలకు బీజేపీతోనే ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పారు.



## కేసీఆర్ దోచుకున్న డబ్బులను ప్రజల ఖాతాల్లో వేస్తాం

సంగారెడ్డి జిల్లా (వాయిస్ టుడే): సీఎం కేసీఆర్ దోచుకున్న డబ్బులను ప్రజల బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు రాహుల్ గాంధీ జోగిపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బహిరంగ సభలో మాట్లాడుతూ..." దొరల సర్కార్‌కు ప్రజల సర్కార్ మధ్య పోటీ జరుగుతుంది. ప్రపంచంలో ప్రసిద్ధి గాంచిన హైదరాబాద్‌ని కూడా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసింది. కేసీఆర్ కాళేశ్వరంలో ఎంత దోపిడీ చేశారో అంత కక్కిస్తాను. కాళేశ్వరం ప్రాజెక్ట్ భూమిలో కుంగి పోతుంది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కేసీఆర్ లక్ష కోట్ల దోపిడీ చేశారు. ఇసుక, మద్యంతో పాటు వ్యాపారాలు కేసీఆర్ కుటుంబం చేతిలో ఉన్నాయి. మీ చేతిలో ధరణి ఉంది. పేదల నుంచి 20 లక్షల ఎకరాల భూమిని లాక్కున్నారు.ఆరుగాలం కష్టపడి విద్యార్థులు పరీక్షలు రాస్తే పేపర్ లీక్ అవుతోంది. దళిత బంధు స్కీమ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొకరి దగ్గర మూడు లక్షలు దోచుకున్నారు. మాది దళిత ఆదివాసి, పీడిత పాలిట సర్కార్. మీది దొరల సర్కార్ అయ్యింది. ప్రజల సర్కార్ అంటే ఎలా ఉంటాదో నేను చెబుతా" అని రాహుల్‌గాంధీ తెలిపారు.

**బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలను కాంగ్రెస్ తొక్కి పడేసింది**

"ఎప్పుడైతే కాంగ్రెస్ సర్కార్ వస్తుందో మొట్టమొదటగా ఆరు అంశాల మీద మా మొదటి నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్యాస్‌తో పాటు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్, ఎవరికైతే ఇళ్లు లేవో వారికి 5 లక్షల రూపాయలు, ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం, ప్రతి మండలంలో ఇంటర్ నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తాం. తెలంగాణలో బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలను కాంగ్రెస్ తొక్కి పడేసింది. బీజేపీ, బీఆర్ఎస్ , ఎంఐఎం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కటయ్యాయి నాపై కేంద్రప్రభుత్వం 24 కేస్‌లు పెట్టింది. బీఆర్ఎస్ నేతలపై ఈడీ, ఐటీ దాడులను మోదీ సర్కార్ చేయట్లేదు. మోదీ పూర్తి మద్దతు కేసీఆర్‌కు ఉంది. లోక్‌సభలో మోదీకి కేసీఆర్ మద్దతు. ఇక్కడ కేసీఆర్ మోదీకి మద్దతు ఉంటుంది" అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో పరిస్థితులు ఘోరం

**కాంగ్రెస్ 50 ఏళ్ల దరిద్రాన్ని పదేళ్లలో పోగొట్టాం**

**ఏపీ పాలకులకంటే తెలంగాణ కాంగ్రెస్ నేతలే ఎక్కువ ముంచారు**

**జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్**

జగిత్యాల (వాయిస్ టుడే): గతంలో ఏపీ పాలకులకంటే తెలంగాణ కాంగ్రెస్ నేతలే ఎక్కువ ముంచారని సీఎం కేసీఆర్ ఆరోపించారు. ఇందిరమ్మ కాలంలో జగిత్యాలను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించారని గుర్తుచేశారు. ఇందిరమ్మ రాజ్యంలో లక్షల మందిని జైళ్లలో ఉంచారని మండిపడ్డారు. అలాంటి ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ తెస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారని చెప్పారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలన, 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనకు తేడా ఏంటో ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. 'తెలంగాణ తెచ్చింది ఎవరు? 24 గంటల కరెంట్ ఇచ్చింది ఎవరు?. ఎవరి చేతిలో అధికారం ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందో ప్రజలు తెలుసుకోవాలి. ఎవరు నిజమైన సిపాయిలో ప్రజలు గుర్తించాలి. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని చీకటి రోజులే. ఏం మేలు జరిగిందని మళ్లీ ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. నీళ్ల పన్ను లేని రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే.' అని సీఎం కేసీఆర్ చెప్పారు.



రైతు బంధు దుబారా అని కాంగ్రెస్ నేత ఉత్తమ్ కుమార్ రెడ్డి అంటున్నారు. రైతు బంధు ఉండాలా? వద్దా.? అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. రైతు బంధును రూ.16 వేలు చేస్తామని ప్రకటించారు. ధరణి స్థానంలో భూమాత తెస్తామని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. కానీ అది భూమాత కాదు భూమేత అని ఎద్దేవా చేశారు. ధరణి తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యమేనని చెప్పారు. కాంగ్రెస్ మాటలు నమ్మితే అంతా ఆగమాగమేనని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ 50 ఏళ్ల దరిద్రాన్ని పదేళ్లలో పోగొట్టాం :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమం ఎలా జరిగిందో, పదేళ్ల భారాస పాలనలో ఎలా జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని తెలంగాణ సీఎం కేసీఆర్ కోరారు. గ్రామాల్లో ప్రజలంతా చర్చించి అభ్యర్థుల గురించి ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడారు. "రాష్ట్ర సంపదను పెంచి పింఛను అందిస్తున్నాం. కాంగ్రెస్ పాలనలో తాగునీరు కూడా ఇవ్వలేదు. భారాస పాలనలో తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం. పదేళ్ల నుంచి భారాస అధికారంలో ఉంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు తాగునీరు కూడా ఇవ్వలేదు. ఇప్పుడు అనేక వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నాం. 3 గంటలే కరెంటు ఇస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ధరణి పోర్టల్‌ను తీసేసి బంగాళాఖాతంలో పడేస్తామని అంటున్నారు. అదే జరిగితే ప్రజలు దెబ్బతింటారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే ధరణికి దండం పెడతారు. దాంతో లంచాలు, అధికారుల

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు నవంబర్ 29..

హైదరాబాద్: తెలంగాణ చరిత్రను మలుపు తిప్పిన రోజు నవంబర్ 29 అని, కేసీఆర్ సత్యాగ్రహం ప్రారంభం అయిన రోజని, ఆయన ఆమరణ దీక్ష సబ్బండ వర్గాలను కదిలించిందని, దెబ్బకు కేంద్రం దిగివచ్చి స్వతంత్ర్యం ఇచ్చిందని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నవంబర్ 29న దీక్ష దివస్‌ను ఘనంగా జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. కాంగ్రెస్ తెలంగాణ జాతి మీద చేసిన దాష్టకాలను ప్రజలకు గుర్తు చెయ్యాలన్నారు. ఇళ్ల మీద తెలంగాణ జెండా ఎగరవేయాలని, సేవా కార్యక్రమాలు చేపట్టాలని, అమరుల స్థూపాల వద్ద నివాళులు అర్పించాలని పిలుపిచ్చారు.

పీఎం కిసాన్ వేస్తే రేవంత్‌కు కనిపించదని, ఆ రోజు ఆయన గొంతు ఎందుకు పెగలలేదని కేటీఆర్ ప్రశ్నించారు. రేవంత్‌కు బీజేపీతో లోపాయికారీ ఒప్పందం ఉందని, గోశామహల్, కరీంనగర్, కోరుట్లలో డమ్మీ అభ్యర్థులను ఎందుకు పెట్టారని ప్రశ్నించారు. రాజాసింగ్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్‌లను ఓడించి తీరుతామన్నారు. తమ పార్టీ అభ్యర్థలపై కూడా ఐటి దాడులు జరుగుతున్నాయన్నారు. కర్ణాటకలో ఉన్నది అట్టర్ ఫ్లాప్ గవర్నమెంట్ అని, వారు ఇక్కడికి వచ్చి ప్రచారం చేస్తే ప్రజలు నమ్మరన్నారు. తనకు వచ్చిన ఈసీ నోటీసుకు సమాధానం చెబుతానని, నరేంద్రమోదీకి రాహుల్ గాంధీ పెద్ద అస్సెట్ అని కేటీఆర్ వ్యాఖ్యాయించారు.

తెలంగాణ కంటే ఎక్కువ ఉద్యోగ నియామకాలు చేసిన రాష్ట్రం దేశంలో ఏదైనా ఉందా? ఉంటే చూపాలని రాహుల్‌కు కేటీఆర్ సవాల్ చేశారు. కర్ణాటకలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ అయినా ఇచ్చారా?.. రాహుల్ ఒక్క ఉద్యోగ పరీక్ష అయినా రాశారా?.. రేవంత్ ఏనాడైనా ఉద్యోగం చేశారా?.. వీరా నిరుద్యోగుల గురించి మాట్లాడేదంటూ కేటీఆర్ ఫైర్ అయ్యారు. తాను అనేక ప్రవేశ పరీక్షలు రాశానని, ఉద్యోగం కూడా చేశానని, గోడ మీద సున్నాలు వేసే వ్యక్తి కన్నాలు వేసే స్థాయికి ఎదిగాడన్నారు. రాజకీయ నిరుద్యోగుల మాటలు విని నిరుద్యోగులు ఆగం కావద్దన్నారు. డిసెంబర్ 4న అశోక్ నగర్ వెళ్లి విద్యార్థులతో కూర్చొని జాబ్ క్యాలండర్ ప్రిపేర్ చేస్తానని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

## కేసీఆర్.. బక్కోడు అయితే బుక్కెడు తినాలి కానీ లక్ష కోట్లు దోచాడు



నారాయణపేట జిల్లా (వాయిస్ టుడే): సీఎం కేసీఆర్ .. బక్కోడు అయితే బుక్కెడు బువ్వ తినాలి కానీ లక్ష కోట్లు,10వేల ఎకరాలు దోచాడని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎద్దేవ చేశారు. ఆదివారం నాడు నారాయణపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ విజయభేరీ సభలో రేవంత్ మాట్లాడుతూ..."నారాయణపేట గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా. 60 ఏళ్ల కళ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి కాంగ్రెస్ రుణం తీర్చుకుంది. రాష్ట్రం వస్తే అభివృద్ధి జరుగుతుందని నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష కానీ అది తీరలేదు. ఒకప్పుడు రాజేందర్‌రెడ్డిని నన్ను లవకుశలు అనే వారు. కానీ ఇప్పుడు ఆయన నమ్ముకున్న నాయకులను నట్టేట ముంచాడు. అభివృద్ధి కోసం పార్టీ ఫిరాయించి ఉంటే ఎందుకు రైల్వేలైన్ మంజూరు కాలేదు. కొడంగల్ – నారాయణపేట పథకం పూర్తి కాలేదు. ఇక్కడ సాగునీరు అందించి రైతుల కాళ్లు కడుగుతా అన్న నువ్వు, మీ సీఎం ఎందుకు నీరు ఇవ్వలేదు. మీహయాంలో ఒక్క ప్రభుత్వ కార్యాలయం ఎందుకు ఏర్పాటు కాలేదు. రాష్ట్రంలో తొలి మున్సిపాలిటీ ఉంటే ఎందుకు అభివృద్ధి జరగలేదు. ఈ ఎమ్మెల్యే చవట దద్దమ్మ కాబట్టి ఈ ప్రాంతం వెనుకబడింది. చిట్టెం కుటుంబం రక్తంలోనే సేవ చేసే లక్ష్యం ఉంది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

**నారాయణపేటను అభివృద్ధి చేసే బాధ్యత నాది**

"నారాయణపేట ఎత్తిపోతల పథకం చేపట్టాలని నర్సిరెడ్డి కళ. జీవో 69 ద్వారా 8.5 టీఎంసీల నీటితో ఈ ప్రాజెక్ట్ కట్టి ప్రతి ఎకరాకు నీరు అందించి అన్ని చెరువులు నింపాలని ఆ జీవో తీసుకువచ్చాం. కానీ ఆ పథకాన్ని కేసీఆర్ ఆటకెక్కించారు. రెండుసార్లు బీఆర్ఎస్ అధికారంలోకి రావడంతో ఈ నియోజకవర్గం అభివృద్ధి జరగలేదు. కొడంగల్‌ని ఎలా అయితే అభివృద్ధి చేస్తానని చెప్పానో అలా నారాయణపేటను అభివృద్ధి చేసే బాధ్యత నాది. కొత్త మండలాలు ఏర్పాటు నా దృష్టికి వచ్చాంది.. ఆ మండలాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏర్పాటు చేస్తాం" అని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

**కేసీఆర్‌కి చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం కట్టిస్తాం**

"ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేను రాయచూరుకు పంపుదాం.. ఆయన బాస్‌ను ఫార్మ్ హౌస్‌కు పంపుదాం. ఇద్దరి కోరిక వారం రోజులల్లో నెరవేరుతాయి. కేసీఆర్ గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీలు నెరవేర్చలేదు. కేసీఆర్ అంటున్నాడు నేను బక్కోన్ని నన్ను కొట్టడానికి కాంగ్రెస్ వారు గుంపులుగా వస్తున్నారని కానీ ఆయన లక్ష కోట్లు దోచేశారు. కేసీఆర్‌ని ఖచ్చితంగా విడిచిపెట్టం. డిసెంబర్ 9వ తేదీన కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కేసీఆర్‌కి చర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం కట్టిస్తాం. ఆరు గ్యారెంటీ హామీలను కాంగ్రెస్ ప్రకటించింది వాటిని అమలు పరుస్తాం. ప్రతి మహిళకు ఒకటో తేదీన 2500 రూపాయలు మీ అకౌంట్లలో వేస్తాం, 500కు సిలిండర్ అందిస్తాం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం. షాదీముబారక్, కల్యాణ లక్ష్మీలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలి అని నిర్ణయం తీసుకున్నాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అయోధ్యలో శ్రీరాముడి దర్శనాన్ని ఉచితంగా కల్పిస్తాం



మహబూబ్ నగర్: బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అయోధ్యలో శ్రీరామ చంద్ర మూర్తి దర్శన భాగ్యం ఉచితంగా కల్పిస్తామని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ( %శీస్త్రఱ ూాఐఠఖుఒఫ్త్ర% ) తెలిపారు. ఆదివారం నాడు యోగి మహబూబ్ నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగి మాట్లాడుతూ..." అమరవీరుల ఆత్మబలిదానాలతో ఏర్పడిన తెలంగాణను బీఆర్ఎస్ మాఫియా మాయం చేసింది. మిగులు రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పులమయంగా చేశారు. మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా మార్చటం కోసమే వచ్చాను. యూపీలో మాఫియాను బుల్డోజర్‌తో అణిచివేశాం. ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే పార్టీలు. యూపీలో ఆరేళ్లలో 6 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. తెలంగాణలో మాత్రం పేపర్ లీక్‌లతో నిరుద్యోగులను మోసం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో సరిహద్దు ప్రశాంతంగా ఉంది. అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కాంగ్రెస్ వల్ల అయ్యేదా" అని యోగి ఆదిత్యనాథ్ ప్రశ్నించారు.

# ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేవి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు భూకబ్జాలకు పాల్పడ్డారు**

**ప్రజాప్రతినిధులు ప్రజల పనులు చేయకుండా దందాలు చేయడమే**

**కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆ నేతలు బీఆర్ఎస్‌లో చేరుతారు**

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా**



ములుగు (వాయిస్ టుడే): కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ ఆ నేతలు బీఆర్ఎస్‌లో చేరుతారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. కేసీఆర్‌ను గద్దె దించాలంటే బీజేపీకి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పోడు భూముల సమస్య పరిష్కరించలేక గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య బీఆర్ఎస్ వివాదం సృష్టిస్తోందని మండిపడ్డారు. గిరిజనులను కేసీఆర్ నిర్లక్ష?్యం చేశారని దుయ్యబట్టారు. ములుగులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. గిరిజనులను మోసం చేయడం కాంగ్రెస్ లక్షణమని అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ గిరిజన వ్యతిరేక పార్టీ అని చెప్పారు. తెలంగాణలో ప్రధాని మోడీ గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. అత్యధిక గిరిజన ఎంపీలు బీజేపీకి చెందినవారే ఉన్నారని స్పష్టం చేశారు. సమ్మక్క సారక్క పండుగలను జాతీయ పండుగగా చేయాలని ప్రకటించామని చెప్పారు. నవంబర్ 30న రాష్ట్రంలో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ప్రచారానికి ఇంకా రెండు రోజులు మాత్రమే ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రధాని మోదీ కూడా ఇక్కడే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తూప్రాన్‌లో జరిగిన సభలో మాట్లాడారు. అటు కాంగ్రెస్ నుంచి రాహుల్ గాంధీ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

**కేసీఆర్‌ను ఇంటికి సాగనంపే సమయం వచ్చింది:** కేసీఆర్ పదేళ్ల పాలన పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిందని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆరోపించారు. ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్‌ను నిర్ణయించేవని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్తల్‌లో నిర్వహించిన బీజేపీ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో భారాస పాలనలో ఎమ్మెల్యేలు, మంత్రుల భూ కబ్జాలకు అడ్డులేకుండా పోయింది. ప్రజల పనులు చేయకుండా దందాలు చేయడమే ఆ పార్టీ ఎమ్మెల్యే విధానం. ఈ ఎన్నికల్లో భాజపా అధికారంలోకి వస్తే మక్తల్, నారాయణపేటలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేస్తాం. భారాసకు కాంగ్రెస్ బీ టీమ్‌లాంటిది. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి వల్లే కాళేశ్వరంలో ప్రాజెక్టు కుంగిపోయింది. కేసీఆర్‌ను ఇంటికి సాగనంపే సమయం వచ్చింది. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు భారాసకు అమ్ముడుపోతారు. రాష్ట్రంలో కృష్ణా పరీవాహక ప్రాంతం అభివృద్ధి చెందలేదు. మత్స్యకారుల కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి నిధులిస్తామని అమిత్‌షా అన్నారు.

**ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించేవి:** ఈ అసెంబ్లీ ఎన్నికలు తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్తల్‌లో నిర్వహించిన బీజేపీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ పదేళ్ల పాలన పూర్తిగా అవినీతిమయమైందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యేలు, మంత్రులు భూకబ్జాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు ప్రజల పనులు చేయకుండా దందాలు చేయడమే ఆ పార్టీ ఎమ్మెల్యేల విధానంగా మారిందని మండిపడ్డారు. బీజేపీ గెలిస్తే మక్తల్, నారాయణపేటలలో టెక్స్ టైల్ పార్కును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ బీ టీమ్ అని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం అవినీతి వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని విమర్శించారు. కేసీఆర్‌ను ఇంటికి సాగనంపే సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా బీఆర్ఎస్‌కు వేసినట్లే అవుతుందని, వారు కేసీఆర్‌కు అమ్ముడుపోతారని ఆరోపించారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పరిస్థితులు ఘోరం

(మొదటి పేజీ తరువాయి)

చుట్టూ ప్రదక్షిణలతో పాత కష్టాలు మళ్లీ మొదలవుతాయి. 50 ఏళ్ల కాంగ్రెస్ దరిద్రాన్ని భారాస పదేళ్ల పాలనలో పోగొట్టాం. నేనూ రైతునే. వారి బాధలు నాకు తెలుసు. ధరణి తీసేస్తే వచ్చే బాధలు, కష్టాలపై ప్రజలు చర్చించాలి. కారు గుర్తుపై ఓటేసి ఖానాపూర్ భారాస అభ్యర్థి జాన్సన్‌ను గెలిపించాలని కేసీఆర్ కోరారు.

**ఇందిరమ్మ రాజ్యంలో పరిస్థితులు ఘోరం :** ఇందిరమ్మ రాజ్యంలో ఘోరమైన పరిస్థితులు ఉండేవని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. మళ్లీ ఇందిరమ్మ రాజ్యం తెస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారనీ, ఆ కాలంలో ఏ వర్గం ప్రజలు కూడా బాగుపడలేదని చెప్పారు. జగిత్యాలలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఇందిరమ్మ రాజ్యంలోనే కదా అత్యవసర పరిస్థితి విధించి ప్రజలను ఇబ్బంది పెట్టింది. ఇందిరమ్మ రాజ్యంలోనే కదా 400 మందిని కాల్చి చంపింది" అని విమర్శించారు. భారాస చేసిన అభివృద్ధి ప్రజల కళ్లముందే ఉందని, ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హయాంలో నీటిపై పన్ను ఉండేదని, ప్రస్తుతం దానిని రద్దు చేశామని కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు రాజ్యం ఉందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు ఉరి పడుతుందని కేసీఆర్ హెచ్చరించారు.



## బీఆర్ఎస్ పాలనలో భారీగా అవినీతి, అక్రమాలు

**బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా**

బౌద్ధనగర్: తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలన అవినీతి, అక్రమాలతో సాగిందని, ఆ పార్టీని ఎన్నికల్లో ఓడించి ఇంటికి పంపాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రజలకు పిలుపునిచ్చారు. సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణికి రోడ్ షో నిర్వహించగా నడ్డా పాల్గొన్నారు. శనివారం సాయంత్రం చిలకలగూడ అమర్‌టాకీస్ చౌరస్తా నుంచి వారాసిగూడ చౌరస్తా వరకు రోడ్ షో సాగింది. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు నడ్డాకు బ్రహ్మరథం పట్టారు. వారాసిగూడలో నిర్వహించిన సభలో నడ్డా మాట్లాడుతూ తొమ్మిదన్నర సంవత్సరాల్లో బీఆర్ఎస్ ఎన్నో అవినీతి, అక్రమాలకు పాల్పడిందన్నారు. కాంగ్రెస్ గతంలో స్కామ్‌లకు పాల్పడిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేదప్రజల సంక్షేమానికి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బంగారు తెలంగాణ బాగుపడాలంటే బీజేపీకే పట్టం కట్టాలన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని నడ్డా పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలందరూ బీజేపీకి మద్దతు ఇచ్చి మేకల సారంగపాణిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా నడ్డాకు ఆయన చిత్రపటాన్ని సారంగపాణి అందజేశారు. రోడ్ షోలో మాజీ మేయర్ బండకార్తీకరెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కందాడి నాగేశ్వరరెడ్డి, కనకట్ల హరి, ప్రభుగుప్తా, మేకల కీర్తి హర్షకిరణ్, గణేశ్‌ముదిరాజ్, శారదా మల్లేష్, ప్రభుగుప్తా, అంబాల రాజేశ్వరరావు, భాస్కరగిరి పాల్గొన్నారు.

## ఆదిభట్ల ఔటర్ రింగ్ రోడ్‌పై దారుణం..



హైదరాబాద్ (వాయిస్ టుడే): ఆదిభట్ల ఔటర్ రింగ్ రోడ్‌పై దారుణం జరిగింది. కారులో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో ఓ వ్యక్తి సజీవదహనం అయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కారు నల్గొండ జిల్లా, కోదాడకు చెందిన వ్యక్తిదిగా గుర్తించారు. సజీవదహనం అయిన వ్యక్తి వెంకటేష్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు. పోలీసులు కారు నెంబర్ ఆధారంగా కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. శనివారం సాయంత్రం వెంకటేష్ కోదాడ నుంచి హైదరాబాద్ బయలుదేరాడు. ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో కారు నిలిపి ఉన్న సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. కారులో ఉన్న ఆయన సజీవ దహనమయ్యాడు. కారును ఎవరైనా తగలబెట్టారా? లేక ప్రమాదవశాత్తు తగలబడిందా? అన్న కోణంలో విచారణ చేస్తున్నారు. ప్రమాద ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపేందుకు క్లూస్ టీమ్ రంగంలోకి దిగింది.



## ఢిల్లీ కాలుష్యం అంతా హైదరాబాద్‌ను కమ్మేసింది : మంత్రి హరీశ్ రావు

**మరో మూడు రోజులు భరించాల్సి ఉంటుందని వ్యాఖ్య**

**నేతలు మూడు రోజుల తర్వాత కనిపించరన్న హరీశ్ రావు**

**ఇప్పుడు నేను వెళ్త బిడ్డో సర్కార్ దవాఖానకు అని పాడుకుంటున్నారన్న మంత్రి**

రాజేంద్రనగర్ (వాయిస్ టుడే): ఢిల్లీ కాలుష్యాన్ని మరో మూడు రోజులు భరించాల్సి ఉంటుందని మంత్రి హరీశ్ రావు వ్యంగ్యం ప్రదర్శించారు. రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఇటీవల ఢిల్లీ కాలుష్యం అంతా హైదరాబాద్‌ను కమ్మేసిందని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఢిల్లీ నుంచి వచ్చిన.. వస్తున్న నేతలు అందరూ మూడు రోజుల తర్వాత కనిపించరని వ్యాఖ్యానించారు. ఈ మూడు రోజులు ఢిల్లీ కాలుష్యాన్ని భరించాల్సిందే అంటూ బీజేపీ, కాంగ్రెస్ నేతలపై హరీశ్ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ మూడోసారి కచ్చితంగా గెలుస్తుందని హరీశ్ ధీమా వ్యక్తం చేశారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ కరెంట్ కోతలు తప్పవని హెచ్చరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ ఎంతగా అభివృద్ధి చెందిందో గమనించాలన్నారు. ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని పాటలు పాడుకునే వారమని, ఇప్పుడు నేను వెళ్త బిడ్డా సర్కారు దవాఖానాకు అని పాడుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిచాక పేదలకు ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఆలోచించి సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## తెలంగాణను గాంధీ కుటుంబం నిండా ముంచింది

నిజామాబాద్ (వాయిస్ టుడే): తెలంగాణను గాంధీ కుటుంబం నిండా ముంచిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు బోధన్‌లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ..." ఏఐసీసీ అగ్ర నేత రాహుల్‌గాంధీ తెలంగాణ రాష్ట్రానికి వచ్చి బిర్యాని, పాన్ తిని వెళ్లిపోతారు. గాంధీలు చుట్టపు చూపుగా తెలంగాణ రాష్ట్రానికి ఇలా వచ్చి పోతుంటారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ప్రతిసారి తెలంగాణను గాంధీ కుటుంబం నిండా ముంచింది. తెలంగాణకు గాంధీ కుటుంబం తీరని మోసం చేసింది. వందలాది మంది యువతను కాంగ్రెస్ పార్టీ బలితీసుకుంది. ప్రత్యేక తెలంగాణ ఆలస్యం కావడంతో అనేక మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో కాంగ్రెస్ చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోంది. నీళ్లు ఇచ్చేవాళ్లు కావాలా లేదా కన్నీళ్లు ఇచ్చేవాళ్లు కావాలా ? రైతు బంధు కావాలా లేదా రాబంధు కావాలా ? కాంగ్రెస్ మూడు గంటల కరెంటు కావాలా... బీఆర్ఎస్ 24 గంటల కరెంటు కావాలా ? కాంగ్రెస్ పాలనలో చూసిన దారుణమైన పరిస్థితులు కావాలా " అని కవిత ప్రశ్నించారు.

## సత్తుపల్లి నియోజకవర్గంలో ఎలాంటి డౌట్ లేదు..



ఖమ్మం జిల్లా: సత్తుపల్లి నియోజకవర్గంలో ఎలాంటి డౌట్ లేదని, మూడు రంగుల జెండా రెపరెపలాడుతుందని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా, వేంసూరు మండలం, మర్లపాడులో కాంగెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. రాగమయి గెలుపులో అందరం భాగస్వాములం కావాలని పిలుపిచ్చారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజల వద్దకు తీసుకు వెళ్ళాలని సూచించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్ముతున్నారని, అందరి దీవెనలతో కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రభజనం ముందు బడా బాబులు సయితం తడిచిపెట్టుకు పోతున్నారన్నారు. ఇక ఉన్నది మూడు రోజులు మాత్రమేనని.. కష్టపడి పని చేయాలని, ఐదు సంవత్సరాలు మేము సాకుతామని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.



## కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, బీజేపీ నేతలది అబద్ధపు ప్రచారం

హైదరాబాద్: కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ , బీజేపీ నేతలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు తాజ్‌కృష్ణా హొటల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..."కర్నాటకలో సమస్య ఉంటే హైదరబాద్‌లో ప్రొటెస్ట్ చేస్తారా. కర్ణాటక రైతుల పేరుపై తెలంగాణలో నిరసన చేసేవాళ్లు కర్ణాటక రైతులు కాదు. సీఎం కేసీఆర్‌ని కర్ణాటకకు రమ్మని ఓపెన్ ఛాలెంజ్ చేశాను. కానీ రాలేదు. ఈరోజు కూడా కేసీఆర్‌ని కర్ణాటక రమ్మని ఆహ్వానిస్తున్నాను. కేసీఆర్ కర్ణాటక వచ్చి అక్కడి ప్రభుత్వ పాలన చూడాలి. బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కర్నాటక వచ్చి ఆ రాష్ట్ర అభివద్ధిని చూడాలని కోరుతున్నాను. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తీరుతుంది. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు అవుతాయి. కర్ణాటకలో మేం ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు" అని సిద్ధరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఎన్నికల కోసం కేసీఆర్ అబద్ధాలు చెప్తున్నారు**

కేసీఆర్, కేటీఆర్, బీజేపీ నాయకులు చేస్తున్న ప్రచారం అబద్ధం. గ్యారెంటీ స్కీంల అమలు కోసం మేం ప్రమాణస్వీకారం చేసిన రోజే కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటకలో మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారు. ఎన్నికల కోసం కేసీఆర్ అబద్ధాలు చెప్తున్నారు.